

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : ఐ.లింగమూర్తి | సంపుటి : 5 సంచిక : 84 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | శుక్రవారం 21-08-2026 |
|---|---|---|---|---|---|




## జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనుకుంటున్నారు

: లోకేశ్ ఎద్దేవా

**అమరావతి:** వైకాపా అధ్యక్షుడు జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అని అనుకుంటున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా లోకేశ్ పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పరీక్షలు నిర్వహిస్తుందో.. ఆ విధి విధానాలేంటో కనీసం తెలియని జగన్ తన పాలనా కాలంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేకపోయారన్నారు. ఇప్పుడు అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనేవిధంగా జగన్ చేసిన వ్యాఖ్యల వీడియోను ఈ సందర్భంగా లోకేశ్ పోస్ట్ చేశారు.

## పంచాయతీరాజ్ సంస్థల్లోనూ బీసీలకు 34% రిజర్వేషన్

వెలువడిన ఉత్తర్వులు ..2లో..




# స్థానిక ఎన్నికలకు.. జనసేన సిద్ధం..!!



### పవన్ కీలక ఆదేశాలు

- ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సమాయత్తమవుతోంది
- శాసనసభాపక్ష సమావేశంలో ఎన్నికల వ్యూహంపై కీలక చర్చ
- కార్యకర్తల అభిప్రాయాలు, మనోభావాలను గౌరవించేలా ఎన్నికలకు సిద్ధం
- మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం మంచిదే..
- నియోజకవర్గాల్లో పార్టీ బలాబలాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి
- సమస్యలను ఎమ్మెల్యేలు స్వయంగా విని.. వాటి పరిష్కారానికి కృషి చేయాలి
- పొత్తుల అంశాన్ని తాను చూసుకుంటా..ఎవరూ పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దు
- పొత్తు ధర్మాన్ని పాటిస్తూనే... స్థానిక ఎన్నికల్లో పార్టీ బలాన్ని చూపించాలి
- ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సమాయత్తమవుతోంది. ఈ మేరకు అమరావతిలో పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ఎన్నికల వ్యూహంపై కీలక చర్చ జరిగింది.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు జనసేన సమాయత్తమవుతోంది. ఈ మేరకు అమరావతిలో పవన్ కల్యాణ్ అధ్యక్షతన జరిగిన శాసనసభాపక్ష సమావేశంలో ఎన్నికల వ్యూహంపై కీలక చర్చ జరిగింది. శాసనసభ ఎన్నికల సమయంలో పొత్తు ధర్మాన్ని పాటిస్తూ.. పార్టీ కోసం నిలబడిన జనసేన కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడే విధంగా స్థానిక ఎన్నికల్లో బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కార్యకర్తల అభిప్రాయాలు, మనోభావాలను గౌరవించేలా ఎన్నికలకు సిద్ధం కావాలని నేతలు భావించారు. రాష్ట్రంలోని 21 జనసేన




ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితిపై పవన్ కల్యాణ్ ఆరా తీశారు. అలాగే ఆయా నియోజకవర్గాలతో పాటు పార్టీకి బలమున్న ఇతర ప్రాంతాలను గుర్తించి స్థానిక ఎన్నికలకు వ్యూహం సిద్ధం చేయాలని నేతలు నిర్ణయించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం మంచిదేనని సమావేశంలో ఎమ్మెల్యేలు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గాల్లో పార్టీ బలాబలాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పవన్ కల్యాణ్ సూచించారు. కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించి నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై కూడా సమావేశంలో చర్చించారు. కార్యకర్తలు చెబుతున్న సమస్యలను ఎమ్మెల్యేలు స్వయంగా విని.. వాటి పరిష్కారానికి కృషి చేయాలని పవన్ సూచించారు. జనసేన యంత్రాంగం ..2లో..



## సదరన్ కౌన్సిల్ భేటీ.. హాజరైన సీఎంలు చంద్రబాబు, విజయ్

### ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాలు, కేటాయింపులు, ఇతర అంశాలపై చర్చలు

**చెన్నై:** కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో తమిళనాడులోని మామల్లపురం (మహాబలిపురం)లో దక్షిణ మండలి (సదరన్ కౌన్సిల్) సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం సతీశన్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మిగిలిన ముఖ్యమంత్రులు కలుసుకున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఏపీ సీఎం కార్యాలయం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాలు, కేటాయింపులు, ఇతర అంశాలపై చర్చించారు. ప్రధానంగా నీట్ వివాదం, కావేరి జలాలు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ అభ్యంతరాలను దక్షిణాది రాష్ట్రాల సీఎంలు అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు.

## మంత్రి సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి ఆగ్రహం

2

- అధిష్ఠానం సైతం సీరియస్!
- చర్యలకు అవకాశం
- ఉపముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడిన సీఎం?



# నిజమే గెలిచింది..!!

### న్యాయపోరాటంలో గెలిచిన మార్గదర్శి

- మార్గదర్శి ఫైనాన్షియర్స్‌పై ఉండవల్లి అరుణ్‌కుమార్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు
- ఇందులో వ్యక్తిగత తగాదా తప్ప ఇంకేమీ కనిపించలేదు
- మీరు వాదనలు వినిపించేకొద్దీ మీపై అనుమానాలు మరింత పెరుగుతున్నాయి
- పిటిషనర్‌ను ఉద్దేశించి ధర్మాసనం వ్యాఖ్యలు
- నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లు సేకరిస్తున్నారని 2008లో అప్పటి ప్రభుత్వం కేసు
- సత్యం గెలిచింది.. న్యాయం నిగ్గుతేలింది..

2లో

**ఢిల్లీ :** సుదీర్ఘ న్యాయపోరాటంలో మార్గదర్శి ఫైనాన్షియర్స్ విజయం సాధించింది. ఆ సంస్థ ఆర్‌బీఐ నిబంధనలకు విరుద్ధంగా ప్రజల నుంచి డిపాజిట్లు వసూలు చేస్తోందంటూ అప్పటి ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ చేసిన ఆరోపణల ఆధారంగా వైఎస్ రాజశేఖరరెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2008లో నమోదు చేసిన క్రిమినల్ కేసును కొట్టేస్తూ తెలంగాణ హైకోర్టు 2025 ఆగస్టు 4న ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ప్రసన్న



దాదాపు రెండు దశాబ్దాల న్యాయ పోరాటంలో మార్గదర్శి ఫైనాన్షియర్స్ విజయం సాధించింది. క్రిమినల్ కేసుతో నాటి ప్రభుత్వం ఎంత ఇరుకునపెట్టినా.. సంస్థను పునాదులతో సహా పెకలించేయాలని ప్రయత్నించినా.. ఖాతాదారుల కొండంత నమ్మకమే అండగా.. నిజాయతీతో నిలిచి గెలిచింది.

## లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం!

### బెంచ్ ఏర్పాటుతో లద్దాఖ్ ప్రజలకు న్యాయం మరింత చేరువవుతుంది

- కేంద్రం 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి
- రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింది
- కేంద్రం బుధవారం రూ.9,450 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
- 2030-31 కల్లా వీటి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది

కేంద్రపాలిత ప్రాంతమైన లద్దాఖ్‌లో హైకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్రం నిర్ణయించింది. జమ్మూకశ్మీర్ హైకోర్టు బెంచ్‌ను లద్దాఖ్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రధాని మోదీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని హోం మంత్రి అమిత్ షా గురువారం తెలిపారు. బెంచ్ ఏర్పాటుతో లద్దాఖ్ ప్రజలకు న్యాయం మరింత చేరువవుతుందని చెప్పారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిక ప్రాంతాలకు ఒకే హైకోర్టు ఉన్న విషయం తెలిసిందే. కేంద్రం 2019లో జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని విభజించి రెండు కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసింది ఇదిలా ఉంటే, కేంద్రం బుధవారం రూ.9,450 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఖరగ్‌పూర్-భద్రక్ మధ్య, భద్రక్-హరిదాస్‌పూర్ మధ్య అదనపు రైల్వే లైన్ ఏర్పాటు చేయడంతో పాటు ఏపీ-తమిళనాడు, కటక్, పారాదీప్ మధ్య అదనపు లైన్‌ను ఏర్పాటు చేసేందుకు



నిర్ణయించింది. 2030-31 కల్లా వీటి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

పల్లె సాక్షి



# నిజమే గెలిచింది..!!

బాలచంద్ర వరాలేలతో కూడిన ధర్మాసనం గురువారం కొట్టేసింది. ఈ కేసును తరచిచూస్తే ఇది పూర్తిగా వ్యక్తిగత తగాదాకు సంబంధించిన వ్యవహారంలా కనిపిస్తోందని, పిటిషనర్ వాదనలు వినిపించేకొద్దీ వారిపై అనుమానాలు పెరిగిపోతున్నాయని వ్యాఖ్యానించింది. పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. తొలుత ఉండవల్లి అరుణ్‌కుమార్ తరఫున సీనియర్ న్యాయవాది పరమేశ్వర్ వాదనలు వినిపించారు. 'కిందటిసారి ఈ కేసు విచారణకు వచ్చినప్పుడు ధర్మాసనం రెండు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు మాకు తెలిసింది. అందులో పిటిషనర్ వ్యక్తిగత అర్హతపై అనుమానం వ్యక్తం చేయడంతో పాటు చనిపోయిన వ్యక్తికి వ్యతిరేకంగా క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను కొనసాగించడం గురించీ ప్రశ్నించారు. ఆర్‌బీఐ అనుమతి లేకుండా రూ.2,500 కోట్లు వసూలు చేసినట్లు ప్లీడింగ్స్‌లో వాళ్లు అంగీకరించారు' అని పేర్కొన్నారు. జస్టిస్ సుందరేష్ జోక్యం చేసుకుంటూ 'మీరెవరు' అని ఉండవల్లి న్యాయవాదిని ప్రశ్నించారు. ఆయన స్పందిస్తూ పిటిషనర్ తొలి నుంచీ ఈ విషయాన్ని పరిశీలిస్తూ వచ్చారని, అందుకు సుప్రీంకోర్టు కూడా అనుమతి ఇచ్చిందని చెప్పారు. 2024 ఏప్రిల్ 9న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను చూడాలని విన్నవించారు. జస్టిస్ సుందరేష్ స్పందిస్తూ 'అది కరెక్టే. అయితే ఈ కేసును పరిశీలించి చూస్తే ఇందులో వ్యక్తిగత వివాదం తప్ప మరొకటి కనిపించలేదు' అన్నారు. డబ్బు రాలేదని ఒక్క డిపాజిటరూ ఫిర్యాదు చేయలేదుగా.. ఈ కేసును తొలి రౌండ్‌లో కొట్టేశారని, దాని గురించి ఎవరూ పట్టించుకోకపోతే పిటిషనరే ఆ విషయాన్ని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారని ఆయన న్యాయవాది పేర్కొన్నారు. సాంకేతిక కారణాలతో కేసును కొట్టేసి ఇందులో ప్రాసిక్యూషన్ కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు చెప్పిందని వెల్లడించారు. అయితే సెక్షన్ 45(ఎస్) కింద హెచ్‌యూఎఫ్ వ్యక్తుల సమూహం కాబట్టి క్రిమినల్ ప్రొసీడింగ్ రద్దు చేయకూడదని ఆర్‌బీఐ పేర్కొందన్నారు. ఆర్‌బీఐ వాదనలను హైకోర్టు పూర్తిగా విస్మరించిందని చెప్పారు. హైకోర్టు క్వాష్ ఆర్డర్‌పై అప్పీల్ చేయాలని పిటిషనర్ రెండు రాష్ట్రాలకూ లేఖలు రాసినా అప్పీల్ చేయలేదని వివరించారు. జస్టిస్ సుందరేష్ స్పందిస్తూ 'తమకు డబ్బు రాలేదని ఒక్క డిపాజిటర్ కూడా ఫిర్యాదు చేయలేదని హైకోర్టు తీర్పులో పేర్కొంది' కదా అని గుర్తుచేశారు. ఆర్‌బీఐ వాదనలు వినాలని తొలి రౌండ్‌లో కోర్టు చెప్పిందని న్యాయవాది పరమేశ్వర్ పేర్కొన్నారు. జస్టిస్ సుందరేష్ స్పందిస్తూ 'మీరు కోర్టు దృష్టికి తెచ్చారు. దాని ప్రకారం న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. అంతే. మీరు ఎంత ఎక్కువ వాదిస్తే మాకు మీపై అంత ఎక్కువ అనుమానాలొస్తాయి' అని ఉండవల్లి న్యాయవాదిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

**డిపాజిటర్లకు రూ.2,500 కోట్లు చెల్లించాం...** సెక్షన్



45(ఎస్) కింద ప్రాసిక్యూషన్ కొనసాగించొచ్చని ఆర్‌బీఐ స్పష్టంగా చెప్పిందని, ఆ విషయం హైకోర్టు ఉత్తర్వుల్లో కూడా ఉందని న్యాయవాది పేర్కొన్నారు. ఇక్కడ ఆర్‌బీఐకి ఇంకా నోటీసులు జారీ కాలేదని, వారి వాదన కూడా వినాలని విజ్ఞప్తి చేశారు. ఈ వాదనలపై మీరేం చెబుతారని మార్గదర్శి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రాను న్యాయమూర్తి అడిగారు. లూథ్రా స్పందిస్తూ.. 'డిపాజిటర్లకు డబ్బంతా తిరిగి చెల్లించాం. ఆ సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు అందించాం. డబ్బు చెల్లించిన విషయాన్ని ప్రభుత్వాలు కూడా ధ్రువీకరించుకున్నాయి. డిపాజిటర్లకు ఇప్పటికే వడ్డీతో సహా రూ.2,500 కోట్లకు పైగా చెల్లించాం. డబ్బు వెనక్కి తీసుకోవడానికి ముందుకు రాని డిపాజిటర్ల కోసం ఎస్క్రో ఖాతాలో ఎప్పటికప్పుడు జమ చేశాం. అందులో ఇప్పటికీ రూ.5.23 కోట్లు మిగిలి ఉన్నాయి. క్రితంసారి సుప్రీంకోర్టు ఈ కేసును తెలంగాణ హైకోర్టుకు తిప్పి పంపినప్పుడు డిపాజిటర్లకు డబ్బు చెల్లింపుల గురించి పరిశీలించాలని చెప్పింది. దాని ప్రకారమే తెలంగాణ హైకోర్టు అన్ని విషయాలనూ పరిశీలించింది. ఇక ఇందులో ఏమీ మిగల్లేదు. హైకోర్టు బహిరంగ ప్రకటనలు కూడా ఇచ్చింది' అని వివరించారు. ఇరుపక్షాల వాదనలు పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం ఉండవల్లి అరుణ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేస్తూ విచారణ ముగించింది. ఈ కేసులో మార్గదర్శి ఫైనాన్షియర్స్ సంస్థ తరఫున మరో సీనియర్ న్యాయవాది నాగముత్తు, ఏపీ ప్రభుత్వం తరఫున ఏఎస్‌జీ ఎస్‌వీ రాజు హాజరయ్యారు.

రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా డిపాజిట్లు సేకరిస్తోందంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్‌తో పాటు హెచ్‌యూఎఫ్ కర్త రామోజీరావుపై 2008 జనవరి 23న అప్పటి వైఎస్ ప్రభుత్వం కేసు నమోదు చేసింది. ఈ కేసును కొట్టివేయాలంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేసింది. విచారించిన హైకోర్టు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ 2018 డిసెంబరు 31న తీర్పు వెలువరించింది. ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలపై డిపాజిటర్లు ఎవరూ ఫిర్యాదు చేయలేదని, పైగా డిపాజిట్ సొమ్మును వెనక్కి ఇవ్వడానికి ఆ సంస్థ చర్యలు కూడా తీసుకొందని పేర్కొంది. డిపాజిటర్ల నుంచి వసూలు చేసిన సొమ్మును దుర్వినియోగం చేసే ఉద్దేశం మార్గదర్శి ఫైనాన్షియర్స్‌కు లేదని దీన్ని బట్టి అర్థమవుతోందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ 2019 డిసెంబర్ 17న ఉండవల్లి అరుణ్‌కుమార్, ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు 2024 ఏప్రిల్ 9న ఈ కేసును తెలంగాణ హైకోర్టుకే తిప్పిపంపింది. డిపాజిటర్లు ఎవరూ ఫిర్యాదు చేయలేదన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టేసిందని, అయితే హైకోర్టు బహిరంగ ప్రకటన జారీచేసి ఇన్వెస్టర్ల నుంచి క్లెయిమ్‌లు ఆహ్వానించాలని సూచించింది. నిజమైన పెట్టుబడిదారులందరి క్లెయిమ్‌లను సంతృప్తికరంగా పరిష్కరించడానికి, ప్రతివాదికి ఎలాంటి దురుద్దేశాలు లేవని నిరూపించడానికి ఇది అవసరమని పేర్కొంది. ఆ ఆదేశాల మేరకు మార్గదర్శి పిటిషన్లపై తాజాగా విచారించిన తెలంగాణ హైకోర్టు.. మార్గదర్శి ఫైనాన్షియర్స్‌లో డిపాజిట్లు చేసిన వారిలో ఎవరికైనా సొమ్ము అందకుంటే హైకోర్టును ఆశ్రయించవచ్చంటూ పత్రికల్లో బహిరంగ ప్రకటన ఇచ్చింది. ఒక్క డిపాజిటర్ కూడా హైకోర్టును ఆశ్రయించలేదు. ఆ పిటిషన్లు విచారణలో ఉండగానే హెచ్‌యూఎఫ్ కర్త రామోజీరావు 2024 జూన్ 8న మరణించారు. మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఆ విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకువచ్చింది. హెచ్‌యూఎఫ్ కర్త మరణంతో కేసును కొనసాగించడం వ్యర్థమని, అందువల్ల నాంపల్లి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కంప్లైంట్‌ను కొట్టివేయాలంటూ మధ్యంతర పిటిషన్ దాఖలు చేసింది. ఆ వివరాలను పరిగణనలోకి తీసుకొన్న తెలంగాణ హైకోర్టు పిటిషనర్లకు వ్యతిరేకంగా చేపట్టిన క్రిమినల్ ప్రాసిక్యూషన్‌ను రద్దు చేస్తూ 2025 ఆగస్టు 4న తీర్పు వెలువరించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఉండవల్లి అరుణ్‌కుమార్ 2025 డిసెంబరు 19న సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. గురువారం దాన్ని సుప్రీంకోర్టు కొట్టేసింది.

## సంపాదకీయం

### మంత్రి సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై
# ముఖ్యమంత్రి ఆగ్రహం

**అధిష్ఠానం సైతం సీరియస్!...చర్యలకు అవకాశం**

**ఉపముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడిన సీఎం?**

**హైదరాబాద్:** మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మంత్రి కుమార్తె సుస్మిత చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతో పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మూడ్రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించారు. సమ్మక్క-సారలమ్మను దర్శించుకోవడంతో పాటు ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



అయితే ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రిపై తీవ్ర స్థాయిలో చేసిన వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. బుధవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న సీఎం గురువారం లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. దిల్లీలో ఉన్నప్పుడే కొందరు ముఖ్యనాయకులతో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉప ముఖ్యమంత్రితోనూ, మరికొందరు మంత్రులతోనూ మాట్లాడినట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. చర్యలు తప్పవని హెచ్చరించినట్లు తెలిసింది. పీసీసీ క్రమశిక్షణా కమిటీ బుధవారం మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలినని గురువారం సమాచారం ఇచ్చారు. ఇదే సమయంలో మంత్రి మాజీ ఓఎస్‌డీ సుమంత్‌పై గురువారం కేసు నమోదైంది. ఓ వ్యాపారిని బెదిరించి దాడిచేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. గతంలో ఓ వివాదంలో ఇతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించినపుడు కూడా కొండా సురేఖ కూతురు సుస్మిత తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఆ సమయంలో పార్టీలోని కొందరి జోక్యంతో పరిస్థితి సద్దుమణిగినా, తాజా పరిణామాల్లో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు ఇలాంటి వ్యవహారాల్లో ఆచితూచి అడుగేయాలనే అభిప్రాయం కూడా పార్టీలో కొందరు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మొత్తమ్మీద ఈ వ్యవహారం రానున్న రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

**సుస్మిత వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తాం**
**ఎవరికి వారు ఎన్నికల్లో పోటీ చేస్తామంటే ఎలా?**
**పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్**



"వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయం అని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఆమె మాటలపై వివరణ ఇవ్వాలని మంత్రి కొండా సురేఖకు ఇప్పటికే పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసు ఇచ్చింది. మంత్రి వివరణను పరిశీలించాక ఏం చేయాలో ఆలోచిస్తాం" అని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. నిజామాబాద్‌లో గురువారం నిర్వహించిన రాజీవ్‌గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "పార్టీకి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడినా క్రమశిక్షణ చర్యలు తప్పవు. ఎవరికి వారు పలానా స్థానం నుంచి పోటీ చేస్తామని ప్రకటించడం సరికాదు. టికెట్లు ఇవ్వడంలో సీడబ్ల్యూసీ, అధిష్ఠానానిదే తుది నిర్ణయం. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల ప్రభుత్వంపై ఎందుకు వ్యాఖ్యలు చేశారు? ఆయన ఆవేదన ఏమిటి? అనేది అర్థం చేసుకున్నాం. ఆ నియోజకవర్గంలోని కొత్త, పాత నేతలను సమన్వయం చేసుకుని ముందుకెళ్తాం. నిషేధిత భూములకు సంబంధించిన 22ఏ పై భారాస అనవసర రాద్ధాంతం చేస్తోంది. కిందిస్థాయిలో జరిగిన తప్పులను సరిదిద్దాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు" అని వివరించారు.

## 12 ఏళ్లయినా విభజన అసంపూర్ణమే: బాబు

రాష్ట్ర విభజనకు సంబంధించిన పెండింగ్ అంశాలను చంద్రబాబు సమావేశం దృష్టికి తెచ్చారు. రాష్ట్ర విభజన జరిగి 12 ఏళ్లు గడచినా షెడ్యూల్ 9, 10లోని సంస్థల విభజన పూర్తి కాలేదన్నారు. ఆస్తులు, అప్పులు, సంస్థల విషయంలో సమన్యాయం జరగాల్సిన



అవసరం ఉందని చెప్పారు. ఏపీ అభివృద్ధిలో కేంద్రం అందిస్తున్న సహకారానికి, రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించినందుకు చంద్రబాబు ధన్యవాదాలు తెలియజేశారు. హామీ ఇచ్చిన 11 జాతీయ సంస్థల్లో 10 ఇప్పటికే ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. పోలవరం, దక్షిణ కోస్తా రైల్వే జోన్, అమరావతి నిర్మాణంలో కేంద్ర సహకారం కీలకమని తెలిపారు. ఢిల్లీలోని ఏపీ భవన్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. చట్టంలోని షెడ్యూల్-13 కింద ఉన్న ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, మూడు విమానాశ్రయాల అభివృద్ధి, కొత్త రాజధానికి రైలు అనుసంధానం వంటి పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. దుగరాజపట్నం పోర్టు, బీపీసీఎల్ రిఫైనరీ, విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులు, కడపలోని జిందాల్ స్టీల్‌కు రైలు అనుసంధానంపై అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## స్థానిక ఎన్నికలకు జనసేన సిద్ధం..!!

**(మొదటిపేజి తరువాయి)** స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిస్తూ.. పొత్తుల అంశాన్ని తాను చూసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరూ పార్టీ లైన్ దాటి మాట్లాడవద్దని నేతలకు.. కార్యకర్తలకు పవన్ కల్యాణ్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. పొత్తు ధర్మాన్ని పాటిస్తూనే కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యం ఇచ్చేలా స్థానిక ఎన్నికల్లో పార్టీ బలాన్ని చూపించాలని జనసేన భావిస్తోంది.

## అందరినీ ఆకట్టుకున్న సమష్టి నినాదం

జోనల్ కౌన్సిల్ సమావేశంలో చంద్రబాబు చేసిన ప్రసంగం.. తోటి సీఎంలను ఆకట్టుకుంది. సమస్యలు, ఫిర్యాదుల జాబితాగా కాకుండా ఆయన వాటికి పరిష్కారాలు



సూచించారు. వివాదాలు అభివృద్ధికి తోడ్పడవని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితో కూడిన సహకార సమాఖ్య విధానమే అభివృద్ధికి మార్గమని హితవుచెప్పారు. ఆయన తీరును సీఎంలు ప్రశంసించారు. ఎంతో విజన్‌తో మాట్లాడారని వారు పేర్కొన్నారు. 'సీనియర్ నాయకుడిగా, ఓ పెద్దన్నలా చంద్రబాబు అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించీ మాట్లాడారు. ఆయన విశాల దృక్పథం కలిగిన అద్భుతమైన వ్యక్తి' అని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ కొనియాడారు.

### పంచాయతీరాజ్ సంస్థల్లోనూ బీసీలకు
# 34% రిజర్వేషన్

**వెలువడిన ఉత్తర్వులు**

**అమరావతి :** పంచాయతీరాజ్ సంస్థలకు త్వరలో నిర్వహించే ఎన్నికల్లోనూ వెనుకబడిన తరగతులకు (బీసీ) 34% రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించింది. పంచాయతీరాజ్ చట్టంలో




బీసీలకు కల్పించిన 34% రిజర్వేషన్లను పునరుద్ధరిస్తున్నట్లుగా గురువారం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 33.33%, పంచాయతీరాజ్ సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించారు. పట్టణ స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బుధవారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.. పంచాయతీరాజ్ సంస్థల్లో 34శాతం బీసీ రిజర్వేషన్ల అమలుపై గురువారం జీవో ఇచ్చింది. ఈ మేరకు పంచాయతీల్లో వార్డు సభ్యులు, సర్పంచులు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు (ఎంపీటీసీ సభ్యులు), మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు (జడ్పీటీసీ సభ్యులు), జిల్లా పరిషత్ ఛైర్మన్లకు బీసీ రిజర్వేషన్లు 34% కల్పిస్తున్నట్లుగా పేర్కొంది. వైకాపా ప్రభుత్వం 34% బీసీ రిజర్వేషన్లను 24.14%కి తగ్గించింది. 16వ ఆర్థిక సంఘం మార్గదర్శకాల ప్రకారం పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# బీసీ రిజర్వేషన్లపై మేమైతే కోర్టుకు వెళ్లం

## ఎవరైనా ఆశ్రయిస్తే మేమేం చేస్తాం: బొత్స

**బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై తమ పార్టీ కోర్టును ఆశ్రయించబోదని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా కోర్టుకు వెళ్తే తామేం చేస్తామని శాసనమండలిలో విపక్ష నేత బొత్స వ్యాఖ్యానించారు.**

**అమరావతి** : బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై తమ పార్టీ కోర్టును ఆశ్రయించబోదని, ప్రజాస్వామ్యంలో ఎవరైనా కోర్టుకు వెళ్తే తామేం చేస్తామని శాసనమండలిలో విపక్ష నేత బొత్స వ్యాఖ్యానించారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఉండాలన్నారు. 2014-19, 2019-24 మధ్య బీసీలకు ఎన్ని పదవులు వచ్చాయో కూటమి ప్రభుత్వం బయటపెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబులా తాము స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపోటములను పట్టించుకోబోమని అన్నారు. గురువారంనాడు తన అసెంబ్లీ ప్రాంగణంలోని తన చాంబరులో మీడియాతో



మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాలకూ పోటీ చేస్తామని చెప్పారు. మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో అప్పగింత నుంచి ఇప్పటి డీఎస్సీ వరకూ తాము ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని అన్నారు. ఈ పోరాటాలే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి కలసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీకి రాకపోవడం తమ పార్టీ విధానమని చెప్పారు. కాగా, ప్రభుత్వ వైఫల్యాలపై సభలో నిలదీస్తే సమాధానం చెప్పే ధైర్యం లేక అధికార పక్షం పారిపోతోందని బొత్స విమర్శించారు. అసెంబ్లీ గేటు బయట మీడియాతో మాట్లాడారు. అమరావతి చంద్రబాబుకు ఏటీఎంలా మారిందన్నారు.

## చర్లలో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ

# జయంతి వేడుకలు

**దేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్వ శ్రీనివాసరావు**

**చర్ల** : భారత మాజీ ప్రధాని, భారతరత్న శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చర్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను, ఆధునిక భారత నిర్మాణానికి అందించిన విశిష్టమైన కృషిని నాయకులు స్మరించు కున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్వ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కోట్లాది ప్రజల్లో ఆశలు, ఆకాంక్షలు నింపి, భారతదేశాన్ని 21వ శతాబ్దపు అవకాశాలకు సిద్ధం చేసేందుకు దూరదృష్టితో పనిచేసిన మహానేత శ్రీ రాజీవ్ గాంధీ అని అన్నారు. భారత యువతపై ఆయనకు ఉన్న అచంచలమైన విశ్వాసం, సాంకేతిక పురోగతిపై ఆయన చూపిన దూరదృష్టి, ఆధునిక ఆలోచనలు మరియు ఆవిష్కరణలపై ఆయన పెట్టిన నమ్మకం నేటికీ దేశ అభివృద్ధికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో దేశంలో సాంకేతికత, సమాచార రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని, యువతను దేశ ప్రగతిలో భాగస్వాములను చేయాలనే లక్ష్యంతో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని శ్రీనివాసరావు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావడానికి ఆయన వేసిన పునాదులు భారతదేశాన్ని నేటి డిజిటల్ యుగంలో ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. దేశ నిర్మాణానికి ఆయన అందించిన అమూల్యమైన సేవలను, విశిష్టమైన కృషిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇర్వ శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల గ్రాజూ చైర్మన్ పరుచూరి రవికుమార్, చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం, ఉపసర్పంచ్ కాపుల కృష్ణార్జున రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాది రవి, ఎర్రెంకి ఉదయ ప్రభాకర్ రావు (బాబ్జి), మేడిచర్ల కుమార్, అలవాల మహేష్ నాయుడు (బాలు), సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఎలకం నరేంద్ర, తోట మల్ల వరప్రసాద్, ఒళ్ళే శ్రీకాంత్, కాకర్ల కుమార్, వార్డు మెంబర్ కుక్కడపు రాజేశ్వరి, పాశిగంటి శ్రీదేవి, హబీబ్ ఖాన్, ఎస్సీ సెల్ నాయకులు చెన్నం రామ్మూర్తి, గొబ్బురి పూర్ణచందర్ రాజు, కణితి శ్రీనివాసరావు, పూనెం రాంబాబు, శ్యామల తరుణ్, లాయర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని విభాగాల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు

# విజయవంతం చేయాలి

**తిరుమల** : ఈ ఏడాది అధిక మాసం కారణంగా తిరుమలలో సెప్టెంబరులో సాలకట్ల, అక్టోబరులో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో టీటీడీ, జిల్లా, పోలీసు శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర సూచించారు. అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వేంకటేశ్వర్, ఎస్పీ సుబ్బారాయుడులతో కలిసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం, భద్రత, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, రవాణా, ఘాట్‌రోడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు 10 లక్షల లడ్డూలను బఫర్‌స్టాక్‌గా సిద్ధం చేయాలని, గరుడసేవ రోజున అదనపు ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ బస్సులు, పోలీసు బందోబస్తు, ఎమర్జెన్సీ రెస్పాన్స్ బృందాలు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో దేశంలోని 25 రాష్ట్రాల నుంచి 27 కళాబృందాలు, రెండు విదేశీ కళాబృందాలు పాల్గొననున్నాయి. అన్ని శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని అధికారులు పేర్కొన్నారు.





## ప్రతి ఇంటికీ ఒక చెట్టు పెంచాలి

**యాడికి** : పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాయలచెరువు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచితంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా ప్రోత్సహించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. చెట్లు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని, ప్రతి ఇంటికి కనీసం ఒక చెట్టును పెంచే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచడం వల్ల ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు స్వచ్ఛమైన గాలి, సమృద్ధిగా ఆక్సిజన్ లభిస్తుందని వివరించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల నేపథ్యంలో పచ్చదనం పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం ఒక్కటే కాకుండా వాటిని సంరక్షించి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దినప్పుడే కార్యక్రమానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. రాయలచెరువు గ్రామంలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించి భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ట్రెజరర్ రామకృష్ణ, చల్లా సూర్యనారాయణ, రవికుమార్ రెడ్డి, మాదాల ప్రసాద్, మురళీకృష్ణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు మొక్కలను స్వీకరించి, వాటిని సంరక్షిస్తామని తెలిపారు.




## అవుకు రిజర్వాయర్ సంబంధించిన నీటిని రైతులకోసం ఉపయోగించాలి

# ...లేదంటే అవుకు రిజర్వాయర్ ను ముట్టడిస్తాం

**మంత్రులు,శాసన సభ్యులుజిల్లా మంత్రులు రైతుల కన్నీళ్లు చూడండి**

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ...వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి**

**బనగానపల్లె ఆగస్టు 20 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం కూటమి ప్రభుత్వం పై ఫైర్ అయిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కూటమి ప్రభుత్వం రాయలసీమలో కరువుఛాయలు అలుముకున్నాయి. శ్రీశైలం డ్యామ్ లో 875 అడుగులకు నీరు చేరిన ౹ా=దీజ కాలువకు నీరు అందించలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వంగాలేరు నగరి ద్వారా అవుకు రిజర్వాయర్ కు నీరు విడుదల.అవుకు రిజర్వాయర్ నుంచి పరిశ్రమలకు నీటి మళ్లింపు.రైతులకు సాగు నీరు లేదు కానీ పరిశ్రమలకు మాత్రం నీరు మళ్లింపు.కొత్త సాంప్రదాయానికి తెరలేపుతున్న కూటమి ప్రభుత్వం.కనీసం ఆరుతడి పంటలకు కూడా నీరు అందించలేని చేతకాని ప్రభుత్వం.ఈ ప్రాంత వాసులకు నీటి కోసం గొంతెత్తని నంద్యాల జిల్లా లోని మంత్రులు, శాసన సభ్యులుజిల్లా మంత్రులు రైతుల కన్నీళ్లు చూడండి జిల్లాలోనీ మంత్రులు ఏం చేస్తున్నారుఎరువుల ధరలు పెరిగాయి. ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలి రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదుఎరువుల కొనుగోళ్లు రైతు భరోసా కేంద్రాల ద్వారానే అందించాలి పాతవిధానాన్ని పాటించాలి. SRBC కాలువ నుంచి పంటకాలువలకు సాగు నీరు అందించిన ఘనత నాటి వైఎస్, రాజశేఖర్ రెడ్డి SRBC కాలువ నిర్మాణానికి పునాది కోట్ల విజయ భాస్కర్ రెడ్డి,పీవీ నరసింహారావు ఘనతే గోరు కల్లు, అవుకు రిజర్వాయర్ల సంబంధించిన నీటిని రైతులకోసం ఉపయోగించాలి లేదంటే అవుకు రిజర్వాయర్ ను ముట్టడి స్తాం ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీ నర్ కాటసాని తిరుపాల్ రెడ్డి,వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి సిద్దంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,గడ్డం బాషా తదితరులు పాల్గొన్నారు




## జాతీయ రహదారి 544D నిర్మాణానికి అదనపు భూముల సేకరణకై జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో

# 3G బహిరంగ విచారణ

**అనంతపురం** : అనంతపురం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జాతీయ రహదారి 544D నిర్మాణానికి అదనపు భూముల సేకరణకై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆధ్వర్యంలో 3G బహిరంగ విచారణ నిర్వహించడం జరిగింది. ఈ విచారణలో భాగంగా రైతుల యొక్క హక్కు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉంది మరియు దానికి సంబంధించిన హక్కులను నిర్ధారించి, రైతుల సమస్యలు కానీ, భూమి నష్టపరిహారం ధర విషయానికి సంబంధించిన అంశాలపై చర్చించి, సమగ్ర విచారణ చేపట్టిన అనంతరం నిర్ణయాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, తాడిపత్రి తహశీల్దార్ రామచంద్ర, పుట్లూరు తహశీల్దార్ బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు



## యువ ఓటర్ల నమోదు ప్రక్రియను..

# సద్వినియోగం చేసుకోవాలి

**శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి** : శ్రీ సత్యసాయి జిల్లాలోని యువ ఓటర్లందరూ ఓటరు జాబితా నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ సూచించారు. గురువారం సాయం త్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఈ నెల 22, 23 మరియు 29, 30 తేదీలలో (శని, ఆదివారాలు) జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇది సువర్ణ అవకాశం. అర్హులైన యువత తమ వద్ద ఉన్న ఆధారం పత్రాలతో సంబంధిత పోలింగ్ బూత్‌ను సందర్శించి, ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ కొండయ్య పాల్గొన్నారు.



## ఏఈఈ పరీక్షలకు పకడ్బందీ...

# ఏర్పాట్లు చేయాలి

**అనంతపురం** : ఈనెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జిల్లాలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ (ఏఈఈ) పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) ఏ. మలోల సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్‌లోని డీఆర్ఓ చాంబర్‌లో ఏపీ పవర్ యుటిలిటీస్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏఈఈ పరీక్షలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆరు పరీక్షా కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు డీఆర్ఓ తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు బందోబస్తు, వైద్య సదుపాయాలు, రవాణా, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు చేయడంతో పాటు అభ్యర్థుల క్రమబద్ధమైన ప్రవేశానికి చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వెట్టిచాకిరీ నుంచి 40 మంది కార్మికులకు విముక్తి

**పుట్టపర్తి** : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశాలతో కొత్తచెరువు మండలం తలమర్ల, గోరంట్ల ప్రాంతాల్లోని బొగ్గు భట్టీల నుంచి మహారాష్ట్రకు చెందిన 40 మంది కార్మి కులను అధికారులు సురక్షితంగా రక్షించారు. వెట్టిచాకిరీ నిరోధక చట్టం కింద వారికి విడుదల ధ్రువపత్రాలు అందించి, అక్రమ రుణాలను రద్దు చేశారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం, వైద్య పరీక్షలు, భోజన వసతి కల్పించడంతో పాటు ప్రత్యేక వాహనాల్లో స్వస్థలమైన మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లాకు తరలించారు. వెట్టిచాకిరీకి కారణమైన కాంట్రాక్టర్‌తో పాటు సహకరించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.



# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**చంద్రాజుపాలెం లో రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి,సంక్షేమం...నియోజకవర్గ బీసీ నాయకులు గంగారావు**

**బెల్లంకొండ ఆగస్టు 20,పల్లె సాక్షి,** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు పెదకూరపాడు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు గుంజా గంగారావు ఆధ్వర్యంలో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం,కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి,కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని,"రెండు కళ్ళుగా.. భావించి పాలన సాగిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ..ప్రతి వర్గానికి న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పన,మహిళల,రైతుల, యువత,వృద్ధుల, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హాత కలిగిన కుటుంబానికి చేరవేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అందిస్తున్న ఆదరణ విశ్వాసము తమకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు,ఏసు పాదం,పాఠశాల చైర్మన్ నరసింహ, బ్రహ్మయ్య, కోటేశ్వరరావు,నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



APTEL 2022 / 16169

పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# శాస్త్ర చికిత్సకు సహాయం చేసి దాతృత్వం చాటుకోండి

**నా భర్త ఆపరేషన్ కి సహాయం చేసి మానవత్వం చాటుకోండి**

**ఆపదలో ఉన్న నిండు ప్రాణానికి సహాయం చేసి ఆదుకుందాం**

**టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి**

**జె.విజయ్ భార్య మారెమ్మ డబ్బు కోసం ఎదురుచూపులు**



**పెద్దకడబూరు ఆగస్టు 20 (పల్లెసాక్షి ) :** పెద్దకడబూరు గ్రామానికి చెందిన హరిజన విజయ్ (36) (జబదు మూకన్న కొడుకు) వస్కులర్ వ్యాధి ఆపరేషన్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,54,129.రూపాయలు మంజూరు అయింది. ఇంకా 1,50,000 వేల రూపాయలు తక్కువ పడుతున్నాయి.ఈనెల 23వ తారీకు ఆపరేషన్ డేట్ ఇచ్చారు.1,50,000 రూపాయలు కడితే తప్ప ఆపరేషన్ చేసే అవకాశం లేదు.కనుక దాతలు ఆర్థిక సహాయం చేసి ఆ పేదవాడి ప్రాణాన్ని కాపాడాలని కోరుచున్నాముని టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి,తన వంతు సహాయంగా రూ,15,000 రూపాయలు నిండు ప్రాణానికి సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు.మరి ముఖ్యంగా తెలియజేస్తూ సాటి మనిషికి సహాయం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేదవారి కుటుంబాన్ని ఆదుకొని మానవత్వానికి నిదర్శనంగా మనము మెలగాలని తెలుపుతూ మండలంలోని ఇంకా ఎవరైనా సహాయం చేయాలనుకుంటే ఈ నెంబర్ కు 9440554355 ఫోన్ పే చేసి,గ్రూపులో మెసేజ్ పెట్టగలరని ప్రతి ఒక్కరికి తెలియజేశారు.ఒక నిండు జీవితానికి కావాల్సిన డబ్బును సహాయం చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు.

**దాతృత్వంతో సహాయం చేయండి**

**నా భర్త జె.విజయ్ ఆపరేషన్ కు ఆర్థిక సహాయం చేసి ఆదుకోండి**

**భార్య మారెమ్మ ఆవేదన వ్యక్తం ...**

నా భర్త విజయ్ ఆపరేషన్ కు మీ వంతు ఆర్థిక సహాయం చేసి నా భర్త నిండు ప్రాణాన్ని కాపాడగలరని భార్య మారెమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నా భర్తకు కావలసిన డబ్బు లేక ఎదురుచూస్తున్నామని కన్నీటితో ఆవేదన వ్యక్తం పరిచారు.మీరు చేసే సహాయాన్ని నా భర్త ఉన్నంతకాలం మీకు మా కుటుంబం అంత రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. నా భర్త ఆపరేషన్ కు కావలసిన డబ్బును ఏదో ఒక రూపంలో సహాయం చేసి ఆదుకోవాలని కన్నీటితో ఎదురుచూపులు....

## శ్రీ శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి ముఖ ద్వారానికి దాతలు విరాళం

**ఉప్పగల్ తిమ్మప్ప కుమారుడు లక్ష్మయ్య 20121 విరాళం**

**యెమ్మిగనూరు నివాసి యు.అన్నమయ్య 5116 రూ,విరాళం**

**ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి**

**దాతలకు ప్రత్యేక పూజలు**

**పెద్దకడబూరు ఆగస్టు 20 (పల్లెసాక్షి )** పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ వ్యాసరాయ ప్రతిష్టత శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి దేవస్థాన రాతిశిల





ముఖ ద్వారా నిర్మాణానికి బసల దొడ్డి గ్రామానికి చెందిన కుప్పగల్ తిమ్మప్ప కుమారుడు లక్ష్మయ్య రాతిశీల ముఖ ద్వార నిర్మాణానికి 20121 రూపాయలు విరాళంగా అందించారని అలాగే ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన భక్తుడు యు.అన్నమయ్య 5116 వేల రూపాయలు విరాళం అందజేశారని ప్రధాన అర్చకులు రామకృష్ణ స్వామి గురువారం తెలిపారు.ఆలయ కమిటీ సభ్యుడు పరసాని అన్నమయ్య ఆధ్వరంలో విరాళ దాతలకు ప్రత్యేకంగా పూజలు చేసి వారికి ఫలమంత్రాక్షితలతో స్వామివారి వస్త్రము ఫోటోతో ఆశీర్వదించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం విరాళ దాతలకు స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా కుటుంబాలపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ పైరయ్య ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ

**ప్రయోజనం అందేలా కృషి చేస్తున్నాం.. దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఖాసిం బాబు**

**బనగానపల్లె ఆగస్టు 20 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా మంత్రి బీసీ జనార్దన్



రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లెలోని ఓల్డ్ రైస్ మిల్ ఏరియాలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసింబాబు, బూత్ ఇన్చార్జ్ జాఫర్ ఆధ్వర్యంలో 92, 93వ బూత్ పరిధిలో ప్రజలను కలుసుకుని ప్రభుత్వ పథకాలను వివరించారు.స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకుని,ప్రజా సంక్షేమానికి నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటామని అలాగే బనగానపల్లె పట్టణంలో పేద ముస్లిం మైనార్టీలు ఎక్కువ శాతం లో ఉన్నందున వారిని దృష్టిలో ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడ లేని విధంగా ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నూతన టెక్నాలజీతో షాదిఖానను నిర్మించడం జరిగిందని త్వరలోనే ఆ షాదిఖానా ప్రారంభించడం జరుగుతుందని దూదేకుల ఖాసీం బాబు తెలిపారు.

## మ్యాజిక్ డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు

**ఉయ్యాలవాడ, ఆగస్టు 20:( టుడే పల్లె సాక్షి)** గ్రామపంచాయతీలో మ్యాజిక్ డ్రైనేజీల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటున్నామని వివిజి రామ్ జి పథకం జెఈ రంగయ్య




తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని కొండుపల్లె గ్రామంలో రూ. 2.50 లక్షల నిధులతో సీసీ రోడ్ల పక్కన 300 మీటర్ల పొడువున నిర్మాణాలు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మ్యాజిక్ డ్రైనేజ్ నిర్మాణంలో కింది భాగంలో సిమెంట్ కాకుండా కంకర పోసి నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. దీనివలన డ్రైనేజీ నీరు భూమిలో ఇంకిపోతుందన్నారు. భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. గ్రామాల్లో వర్షపు నీరు, వృధా నీరు డ్రైనేజీల్లో చేరడం ద్వారా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంటాయన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించండి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 20:( టుడే పల్లె సాక్షి)** గ్రామాలలో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో నాగలక్ష్మమ్మ అన్నారు. గురువారం స్థానిక




మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ గృహాలలో వినియోగించే ద్రవ్య, వ్యర్థ పదార్థాలను ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని వాటిలో నిల్వ చేసుకోవాలన్నారు. నిల్వ చేసిన నీటిని శుద్ధి చేయడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ వెంకటయ్య, మండల కోఆర్డినేటర్ రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## వీఆర్ఏ మృతి

**ఉయ్యాలవాడ, ఆగస్టు 20:( టుడే పల్లె సాక్షి)** మండలంలోని మాయలూరు గ్రామ వీఆర్ఏ బందెల రాజు (38) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న



తహసిల్దార్ ప్రసాద్ బాబు గ్రామానికి చేరుకొని మృదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మట్టి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు సంతానం కలరు. ఈయన వెంట వీఆర్వోలు లక్ష్మీనారాయణరెడ్డి, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.

## రైతుల అనుమతులు లేకుండా గ్రామసభలు పెట్టకుండా...

# బలవంతపు భూసేకరణ చేస్తే రైతు సంఘం ఉద్యమిస్తా

**బనగానపల్లె ఆగస్టు 20 పల్లె సాక్షి** బనగానపల్లె మండలం పాతపాడుగ్రామంలోపచ్చని పంటలు పండే భూములను సోలార్ కు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. గురు వారం మండలంలోని పాతపాడు గ్రామంలో సోలార్ కంపెనీలు తీసుకునే భూములను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తో పాటు రైతు సంఘం నాయకులు, రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శిటి .రామచంద్రుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాతపాడు, మీరాపురం గ్రామాలలో బోర్ల కింద రెండు పంటలు పండే సారవంతమైనభూములను సోలార్ కంపెనీకి తీసుకోవడందారుణమన్నారు. పంటలు పండని పొలాలను సోలార్ కంపెనీలోతీసుకోవాలని ,రెండు, మూడు పంటలు పండే మాగాని భూములను సోలార్ కంపెనీలు తీసుకోవద్దన్నారు మీరాపురం పాతపాడు గ్రామాలలో రైతులు భూములు ఇచ్చేందుకు సిద్ధంగా లేరని ఇక్కడ సోలార్ కంపెనీ ఏర్పాటును విరమించుకోవాలన్నారు. పంటలు పండే భూమిని సోలార్ కంపెనీలు బలవంతంగా తీసుకోవద్దన్నారు. రైతులు ఒప్పుకుంటేనే భూములు తీసుకోవాలన్నారు.బలవంతంగా భూములు తీసుకుంటే రైతులంతా సంఘటితంగా ఎదిరించాలన్నారు. భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతుల కడుపులు కొట్టేందుకు సోలార్ కంపెనీలో బలవంతంగా భూసేకరణ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం 80% రైతులు ఒప్పుకుంటేనే భూములు తీసుకోవాలన్నారు. సోలార్ కంపెనీలు రాసుకున్న దుర్మార్గపు ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. 29 సంవత్సరాల 11 నెలలు సోలార్ కంపెనీలు రైతుల భూములను కౌలుకు తీసుకుంటే కంపెనీలకు శాశ్వత హక్కు వస్తుందని తెలిపారు. సోలార్ కంపెనీలకు భూములను కౌలుకు ఇస్తే రైతులు భూమిపై శాశ్వత హక్కులను కోల్పోయే అవకాశం ఉందన్నారు.5





సంవత్సరాలకు మించి లీజు ఒప్పందం వద్దని, లీజు ఒప్పందం చేసుకున్న రైతులు ఒప్పందాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లీజుకాలంలో భూములపై సోలార్ కంపెనీలో పూర్తి అధికారాలు కలిగి ఉన్నాయని, అలా కాకుండా లీజ్ కాలంలో భూములపై రైతులకు పూర్తి హక్కులు ఉండేలా షరతులు మార్చాలన్నారు. లీజు కాలంలో భూములపై సోలార్ కంపెనీలు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి రుణాలు తీసుకునే వెసులుబాటు ఉందన్నారు. రైతుల భూములపై సోలార్ కంపెనీలో రుణాలు తీసుకోకుండా షరతులు పెట్టాలని డిమాండ్ చేశారు. రుణాలు తీసుకోవాల్సి వస్తే రైతుల భూములపై రైతులు మాత్రమే రుణాలు తీసుకోవాలన్నారు. సోలార్ కంపెనీలు రైతులను మోసం చేయకుండా ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లీజ్ కాలంలో భూములకు సంబంధించిన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లు రైతుల దగ్గరే ఉండాలని, జిరాక్స్ కాపీలను మాత్రమే సోలార్ కంపెనీలకు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల భూములను సోలార్ కంపెనీలు లీజుకు తీసుకోవడం, కొనుగోలు లో మధ్య దళారుల ద్వారా కాకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ ద్వారా చేయాలన్నారు . రైతులకు సంవత్సరానికి ఎకరాకు 50 వేలు కౌలు చెల్లించాలని, ప్రతి సంవత్సరం 10% కౌలు పెంచేలన్నారు. రైతులకు సోలార్ కంపెనీలకు వివాదం వస్తే దూరంగా ఉన్న ఢిల్లీ ,బొంబాయి ,చెన్నై వంటి హెడ్ కోటర్ ఆఫీసుల పరిధిలో ఉన్న సివిల్ కోర్టుల్లో కాకుండా రైతుల నివాసానికి దగ్గరలో ఉన్న సివిల్ కోర్టులో సమస్యను పరిష్కరించుకునే స్వేచ్ఛ రైతులకు ఇవ్వాలన్నారు. లీజు కాలంలో సోలార్ కంపెనీలు రైతుల భూములను ఇతర కంపెనీలకు అమ్మేందుకు, లీజ్ ఇచ్చేందుకు అవకాశం లేకుండా షరతులు విధించాలన్నారు. సోలార్ వల్ల వ్యవసాయ పనులు కోల్పోయే వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం, సోలార్ కంపెనీలు పునరావసం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఉత్పత్తి ద్వారా సోలార్ కంపెనీలు పొందే లాభాలలో భూములు ఇచ్చిన రైతులకు ప్రతి సంవత్సరం 10% డివిడెంట్ ఇవ్వాలన్నారు. సోలార్ కంపెనీలు పొందే లాభాలలో 10% నిధులు గ్రామ అభివృద్ధికి ఖర్చుపెట్టేలా ప్రభుత్వం షరతు పెట్టి అమలు చేయాలన్నారు. ఏ గ్రామంలో సోలార్ కంపెనీ పెడితే ఆ గ్రామంలో ప్రజలందరికీ ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల అనుమతులు లేకుండా, గ్రామసభలు పెట్టకుండా బలవంతపు భూసేకరణ చేస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడువి .సుబ్బారాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, మండల కార్యదర్శి శివయ్య, యాగంటి బసవేశ్వర రైతు సంఘం నాయకులు ఎం. సి. కొండారెడ్డిపాతపాడు, మీరాపురం, ఫత్తేనగరం గ్రామాల రైతు నాయకులు జి.కృష్ణారెడ్డి, బి.నారాయణరెడ్డి, బి. చంద్రశేఖర్ రెడ్డి, జి .రామిరెడ్డి,రామసుబ్బారెడ్డి, గట్టు శేఖర్, విజయ్ కుమార్, రామేశ్వర్ రెడ్డి వీరభద్రప్ప, జిల్లా నాయకులు సురేష్, రామ్మోహన్,, ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి విన్నా బాల వెంకట్, సుబ్బయ్య లతో పాటు ఫత్తేనగరం, పాతపాడు, మీరాపురం కటికె వానికుంట గ్రామాల రైతులు పాల్గొన్నారు..

EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com